ప్రజాశక్తి
మంగళవారం 13 మే 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

6 వేల మందికి స్థానచలనం?

- ఉపాధ్యాయుల బదిలీలకు సన్నాహాలు
- మే 31 వరకు గరిష్ట సర్వీసు ప్రాతిపదిక
- 15 నుంచి ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం బదిలీలకు నూతనంగా చట్టం రూపొందించింది. ఈ చట్టం ద్వారా మొదటి సారిగా బదిలీల ప్రక్రియ చేపట్టనున్నారు. ఇందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. తాజా సమాచారం ప్రకారం ఉమ్మడి జిల్లాలో వివిధ పాఠశాలల్లో 12,500 మంది వరకు పనిచేస్తున్నారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం 5500 మంది నుంచి 6000 మంది వరకు బదిలీకి అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక అభిప్రాయపడ్డారు. వీరు కాక విజ్ఞప్తి(రిక్వెస్ట్) ప్రాతిపదికన మరో వెయ్యి మంది వరకు దరఖాస్తు చేసుకుంటారని భావిస్తున్నారు.

మే 31 నాటికి గరిష్టంగా 8 ఏళ్లు ఒకే చోట పనిచేసిన వారికి బదిలీ తప్పదంటున్నారు. అలాగే ప్రధాన ఉపాధ్యాయులకు ఐదేళ్లు ఒకే ప్రదేశంలో పనిచేస్తే బదిలీ అనివార్యంగా నిబంధనలు ఉన్నాయి. ఒక చోట రెండేళ్లు సర్వీసు పూర్తిచేసుకున్న వారు రిక్వెస్టు ద్వారా బదిలికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ, బదిలీల ఉత్తర్వులను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది. తొలుత ప్రధానోపాధ్యా యులకు బదిలీలు చేస్తారు. దీంతో ఖాళీ అయిన స్థానాలు, కొత్తగా అవసరమయ్యే వాటిల్లో స్కూల్ అసిస్టెంట్ల కు పదోన్నతులు కల్పిస్తారు. తర్వాత మిగతా ప్రక్రియ ఉంటుంది. స్కూల్ అసి స్టెంట్ పోస్టుల అవసరాల మేరకు సెంకడరీ గ్రేడ్ టీచర్ల పదోన్నతులు కల్పిస్తారు. ఎస్‌జిటిలకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యా యులుగా పదోన్నతులు కల్పిస్తారు. కొంతమంది సబ్జెక్టు టీచర్లకూ ఆదర్శ పాఠశాలల హెచ్‌ఎంలుగా అవకాశం ఇవ్వనున్నారు. బదిలీల చట్టంను సవాల్ చేస్తూ కొంతమంది అంధ ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించగా కోర్టు స్టే విధించింది. దీంతో ఆ పోస్టులను మినహాయించి బదిలీల ప్రక్రియ చేపట్టాలని విద్యాశాఖ భావిస్తోంది. కోర్టు తీర్పునకు లోబడి ఆ తర్వాత అంధ ఉపాధ్యాయుల బదిలీలను నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించినట్లు తెలిసింది.

మరోవైపు విడాకులు తీసుకున్న వారికి బదిలీల్లో ప్రాధాన్య పాయింట్లు ఇవ్వలేదని మరికొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై ఇంకా ఆదేశాలు రాలేదు. ఉమ్మడి జిల్లాల వారీగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను విద్యాశాఖ సిద్ధం చేసింది. గత ప్రభుత్వంలో తెచ్చిన జీవో 117కు ప్రత్యామ్నాయంగా ఇప్పటికే పోస్టుల హేతుబద్ధీకరణ పూర్తి చేశారు. బదిలీల ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తారు. ప్రభుత్వం నిర్ధేశించే షెడ్యూలు ప్రకారం జరిగే బదిలీల్లో కాకుండా ఏడాదిలో ఎప్పుడైనా ప్రభుత్వం వద్ద పైరవీలు చేసి బదిలీలు చేయించుకునే పరిస్థితి గతంలో ఉండేదని ఈసారి అలా ఉండదని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా కూటమి ప్రభుత్వం రూపొందించిన చట్టం ప్రకారం ఈనెల 15 నుంచి బదిలీల ప్రక్రియ చేపట్టేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఆదర్శ పాఠశాలలకు బదిలీల చట్టం వర్తించదని అధికార వర్గాలు తెలిపాయి.

గుంటూరులో ధర్నా అనంతరం గ్రీవెన్స్‌కు ర్యాలీగా వెళ్తున్న ఉపాధ్యాయులు

బడులకు గొడ్డలిపెట్టుగా సంస్కరణలు

గుంటూరు, నరసరావుపేటలో యుటిఎఫ్ ధర్నా - కలెక్టరేట్, డిఇఒ కార్యాలయాల్లో వినతులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఏ పాఠశాల ఉంటుందో.. ఏ పాఠశాల ఉండదో.. అర్థం కాని పరిస్థితులు ప్రభుత్వ పాఠశాల విద్యారంగంలో నెలకొన్నాయని, ఇది ప్రభుత్వ విద్యారంగ పతనానికి దారితీస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమకుమారి అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, పాఠశాల పునర్విభజన సమస్యల పరిష్కారం కోసం గుంటూరు కలెక్టరేట్ ఎదుట, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్, డిఇఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. గుంటూరు ధర్నాలో కుసుమకుమారి మాట్లాడుతూ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల తరగతుల విలీనం, రకరకాల సంస్కరణల పేరుతో గందరగోళం సృష్టించాయని విమర్శించారు. ప్లస్ 2 విధానం గానీ, 2లో

నరసరావుపేటలోని డిఇఒ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

పొగాకు కొనాలని రైతుల ధర్నా

15న కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరావాలని నాదెండ్ల మండలంలోని పలు గ్రామాల్లో రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు

4లో

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

- 20న సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, కర్షకులు, చిరుద్యోగులు అందరూ భాగస్వామ్యం కావాలి
- ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా నాయకులు గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. ఇందులో భాగంగా ఈనెల 20న కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక పుతుంబాక భవన్లో రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడారు. ఉపాధి అవకాశాలు తగ్గిపోయి, అరకొర వేతనాలతో జీవిస్తుంటే అధిక ధరలు మరింత కుంగదీస్తున్నాయని అన్నారు. పంటలకు మద్దతు ధరలు దక్కక, అధిక పెట్టుబడులు, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అయినా ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో 2లో

రాజధానిలో

దుకాణాల తొలగింపు యత్నం

- సిఆర్‌డిఎ అధికారుల వద్దకు బాధితులు - టిడిపి నాయకుల మద్దతు
- బతుకుదెరువును దెబ్బతీయొద్దని వినతి

సిఆర్‌డిఎ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న దుకాణదార్లు, టిడిపి నాయకులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలో వ్యవసాయ పనులు, ఉపాధి లేక చిన్నచిన్న దుకాణాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న పేదలపై సిఆర్‌డిఎ అధికారులు కన్నెర్ర జేశారు. దుకాణాలను తక్షణమే తొలగించాలని హుకుం జారీ చేశారు. స్థానిక అయ్యన్న చెరువు కాలనీకి చెందిన వారు సమీపంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పక్కన చిల్లర దుకాణాలు పెట్టుకొన్నారు. దుకాణాలకు సమీపంలో ఓ గుడికి సంబంధించిన ఖాళీ స్థలం ఉంది. స్థలానికి సంబంధించిన ఒక వ్యక్తి రోడ్డు పక్క దుకాణాలు తీసివేయాలని సిఆర్‌డిఎ కమిషనర్‌కు ఫి ర్యాదు 2లో

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

'చలపతి'లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరం సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యమే మహా భాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో మెడెక్స్ హాస్పిటల్స్ వైద్య బృందం విద్యా ర్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అంద జేశారు. అధ్యాపకులకు బిపి, కంటి పరీక్షలు, గ్యాస్ సంబంధిత పరీక్షలు చేశారు. ఇటువంటి సామాజిక వైద్యశిబిరాలు భవిష్యత్‌లో మరిన్ని నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ వై.సుజిత్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.తిరుపతి నాయుడు, జాతీయ సేవాపథకం ఆఫీసర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమ్మె శిబిరంలో పాల్గొన్న సిహెచ్‌ఒలు

ప్రోత్సాహకాల విడుదల ప్రకటనలకే పరిమితం

ప్రజాశక్తి-గుంటూరు

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌గా పనిచేస్తున్న సిహెచ్‌ఓలు చేపట్టిన నిరవధిక సమ్మె 15 రోజుకి చేరింది. గుంటూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన సమ్మె శిబిరంలో ఎపిఎంసిఎ జిల్లా అధ్యక్షులు టి.ప్రవళిక మాట్లాడుతూ ఇన్సెంటివ్ బకాయిలు 77 కోట్లు విడుదల చేశామని జిఒ విడుదల చేసినా అవి ఖాతాల్లోకి మాత్రం జమ కాలేదన్నారు. తక్షణమే ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని కోరారు. గత నెల వేతనాలు ఆపేశారని, వేతనాలు కూడా విడుదల చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపాటి లింగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడేశ్రమ, కోవిడ్ సమయంలో మీరు చేసిన సేవలు మర్చిపోలేనివి అని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ జి.వనజ, ట్రెజరర్ సంధ్య, జిల్లా నాయకులు జోష్న మాట్లాడుతూ 23 శాతం వేతనాల పెంపుదల వెంటనే అమలు చేయాలని, ఈపిఎఫ్ పునరుద్ధరించాలని, నిర్ధిష్టమైన జాబ్‌చార్ట్ ప్రకటించాలని, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, హెచ్‌ఆర్ పాలసీ, మాతృత్వపు సెలవులు, అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ప్రపంచానికి బుద్ధుని బోధనలే శరణ్యం

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచానికి బుద్ధుని బోధనలే శరణ్యం అని ప్రముఖ సైకాలజిస్ట్ పి సుబ్బారావు అన్నారు. బుద్ధ పూర్ణిమ రజత్ ఉత్సవ వేడుకలు మానవతా వేదిక ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మంగళగిరి పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి గోలి మధు అధ్యక్షుడు వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు రాజరిక వంశంలో పుట్టినప్పటికీ భూమి మీద ఉన్న ప్రజలంతా సమానమేనని వేల సంవత్సరాల క్రితం చెప్పిన విప్లవకారుడు అని అన్నారు. ఆనాటి కాలంలో కూడా రాజులు యుద్ధాలు చేసుకుంటుంటే యుద్ధం వద్దు, శాంతి కావాలని కోరిన మహనయుడు గౌతమ బుద్ధుడు అని అన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ రజా హుస్సేన్ రచించిన కలల సిరి మంగళగిరి పుస్తకాన్ని పి లక్ష్మణరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంధ్ర నాటక కళా సమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరావు, మంగళగిరి సాహితి కళావేదిక కన్వీనర్ జీ ధనుంజయరావు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కే కాశయ్య, పట్టణ ప్రముఖులు దామర్ల కుబేర స్వామి, బుద్ధ భూమి మాసపత్రిక వర్కింగ్ ఎడిటర్ గోలి సీతారామయ్య,

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్యల పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనపథకం, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు, యార్డు ముఠా, ఆటో, రిక్షా తదితర రంగాల కార్మికుల రక్షణకు సరైన చట్టాలు లేకపోవడంతో వారి జీవితాలు దుర్భరంగా మారాయని చెప్పారు. మరోవైపు విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు, ఆస్తి పన్నులతో ప్రజల నడ్డిని ప్రభుత్వాలు విరుస్తున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో కేంద్ర కార్మిక సంఘాలన్నీ సమ్మెకు పిలిపిచ్చాయని అన్నారు. రైతుసంఘం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ పంటకు మద్దతు ధర కల్పించే విధంగా చట్టం చేయాలని రైతులు పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకుండా దగా చేస్తున్నాయని విమర్శించారు. ఈ ప్రభుత్వాలు రైతుల పక్షాన కాకుండా కార్పొరేట్ల పక్షన పనిచేస్తున్నాయన్నారు. బ్రిటిష్ కాలంలో కార్మికులు పోరాడి, ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్లకు మేలు చేసేలా లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్‌లు అమలైతే కార్మికులు మరింత దుర్భరమైన స్థితిలోకి నట్టబడతారని చెప్పారు. పారిశ్రామిక కార్మికులకు, యజమానులకు మధ్య వివాదాలు తలెత్తితే కార్మికులను దగా చేస్తున్న యజమానులకు శిక్షలు లేకుండా కార్మికులను మరింత శిక్షించేలా లేబర్ కోడ్‌లు పనిచేస్తాయని వివరించారు. వీటిని రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.హరిపోతురాజు, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజకుమార్, రైతు సంఘం నాయకులు పిచ్చిరెడ్డి, ఎం.నరసింహారావు, కౌలురైతు సంఘం నాయకులు పి.మహేష్, జి.జాలయ్య, కె.నాగేశ్వరరావు, పెయింటింగ్ వర్కర్స్ నాయకులు పి.శ్రీనివాసరావు, చేనేత కార్మిక సంఘం నాయకులు పి.ప్రభాకర్, జి.సుసులోవ్ పాల్గొన్నారు.

బడులకు గొడ్డలిపెట్టుగా సంస్కరణలు

(మొదటి పేజీ తరువాయి)

3,4,5 తరగతుల తరలింపు, ఉన్నత పాఠశాలల పట్ల అనుసరిస్తున్న వైఖరి వల్ల తీవ్ర గందరగోళం నెలకొందన్నారు. దీని ప్రభావంతో పిల్లలు ప్రైవేటు బాట పడుతున్నారని చెప్పారు. ఉపాధ్యాయుల సంఖ్య కుదింపే లక్ష్యంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్థిరమైన, నాణ్యమైన విద్యను అందించే విధానాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిఒ 117 వల్ల ప్రభుత్వ విద్యా రంగానికి తీవ్ర నష్టం కలిగిందని అన్నారు. 3, 4, 5 తరగతుల్ని హైస్కూల్స్‌లో విలీనం చేసి, ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా జీవో 117ని రద్దు చేస్తున్నామని పైకి చెప్పినా అందులోని అంశాలే అమలు చేస్తోందని విమర్శించారు. విధానాలు ఉపసంహరించుకోకుండా జిఒలు రద్దు చేయటం వల్ల ప్రయోజనం లేదన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడు, విద్యార్థుల నిష్పత్తి తగ్గించాలని డిమాండ్ చేశారు. గతం కంటే ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి పెంచటం వల్ల ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య భారీగా తగ్గిపోతున్నాయన్నారు. బదిలీల ప్రమోషన్ల కౌన్సెలింగ్ మాన్యువల్‌గా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ స్పందించకుంటే ఈనెల 15వ తేదీన పాఠశాల కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. నరసరావుపేట ధర్నాలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు మాట్లాడుతూ అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలన్నారు. అన్ని మోడల్, ప్రైమరీ పాఠశాలల్లో 5 తరగతులు బోధించడానికి ఐదుగురు ఉపాధ్యాయులను, విద్యార్థుల సంఖ్య 120కి మించితే 6వ ఎస్‌జిటిని, ఆ పైన ప్రతి 30 మందికి ఒక ఎస్‌జిటి చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించి వారిని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మాత్రమే నియమించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో సమాంతర మీడియంను కొనసాగించాని తరగతిలో విద్యార్థులు 45 మించిచే 2వ సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య 300 దాటితే అదనపు పీడీ పోస్టు కేటాయించాలని కోరారు. సీనియారిటీ సమస్యలు పరిష్కరించిన తర్వాతనే ప్రమోషన్లు, బదిలీలు వేర్వేరుగా చేపట్టాలని, అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టుల్లో కూడా అర్హులైన ఎస్‌జిటిలకు ప్రమోషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాల అనంతరం కలెక్టర్, డిఇఒ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. గుంటూరు ధర్నాలో జిల్లా కోశాధికారి ఎమ్‌డి దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, కె.సాంబశివరావు, జి.వెంకటేశ్వరరావు, ఎమ్‌డి.షకీలాబేగం, టి.ఆంజనేయులు, కె.కేథార్నాథ్, బెల్లంకొండ ప్రసాద్, కె.కామాక్షి ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, ప్రభూజి పాల్గొన్నారు. నరసరావుపేట ధర్నాలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ ఖాసింపీరా, సహాధ్యక్షులు ఎ.బాగేశ్వరిదేవి, జెవిడి నాయక్, కోశాధికారి ఎం.రవిబాబు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్, టిఎస్ఎన్ మల్లీశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఉషా సౌరిరాణి, టి.వెంకట్, కె.తిరుపతిస్వామి, ఆర్.నాసర్‌రెడ్డి, ఎ.శ్రీనివాసరావు, డి.లింగయ్య, జిలాని, చిన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాజధానిలో దుకాణాల తొలగింపు యత్నం

(మొదటి పేజీ తరువాయి)

చేయగా దుకాణాలు తక్షణమే తొలగించాలని అధికారులు ఒత్తిడి మొదలుపెట్టారు. తొలగించకుంటే జెసిబిలతో కూల్చివేస్తామని, క్రిమినల్ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారు. దీంతో వారంతా సోమవారం స్థానిక సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయం వద్దకు వచ్చారు. బతుకుదెరువు కోసం దుకాణాలు పెట్టుకోగా.. మద్యం అమ్ముతున్నామంటూ కొంతమంది తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని వాపోయారు. దుకాణాల వల్ల ఎవరికీ ఇబ్బందులు లేవని, నిర్మాణాలకు అడ్డుగా ఉంటే తామే స్వచ్ఛందంగా దుకాణాలను తొలగిస్తామని చెప్పారు. తమ దుకాణాలు తొలగిస్తే రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. 10 రోజులు వ్యవధి ఇవ్వాలని, సిఆర్‌డిఎ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం తగదని అన్నారు. కేవలం నాలుగు దుకాణాల గురించి రాద్ధాంతం చేయడం భావ్యం కాదని, అధికారులు పునరాలోచించాలని కోరారు.

కారంపూడి మండలం కాకానివారిపాలెంలో రోడ్డు పనులు

ఎంపి చొరవతో పల్లె బాటలకు మహర్దశ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. గ్రామాల్లోని డొంకలు, పొలాలు రోడ్లు అభివద్ధి చేయనున్నట్టు సోమవారం ఆయన మీడియాకు తెలిపారు. రైతులు, గ్రామస్థుల నుండి వస్తున్న అభ్యర్థనల మేరకు తన సొంత నిధులు, కొంత రైతుల సహకారం తీసుకుని తగు ప్రణాళికలతో గ్రామాల్లోని రోడ్లను, డొంకలను అభివృద్ధి చేయిస్తున్నామన్నారు. కేవలం 10 నెలల్లో 86 గ్రామాల్లో,, 435 కిలో మీటర్ల మేర రహదారుల అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు తన సొంత నిధులని వెచ్చించి మెషినరీ (క్రేన్‌లను) పంపిస్తే గ్రామంలోని నాయకులు, రైతులు.. ఆయిల్ ఖర్చులు భరించి గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈమేరకు సోమవారం కారంపూడి మండలం కాకానివారి పాలెంలో 3 కిలో మీటర్ల రోడ్డు అభివద్ధికి పనులు ప్రారంభం అయ్యాయి. అన్ని గ్రామాల్లో అభివద్ధి పనులు చేయించుకునేందుకు రైతులు, నాయకులు, గ్రామస్తులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు

గిరిజనుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శ్రీశైలం ఐటిడిఎ పరిధిలోని పల్నాడు ప్రాంత గిరిజనగ్రామాల్లో మౌలిక సదుపాయలు కల్పించాలని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు కోరారు. విజయవాడలోని గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన శ్రీశైలం ఐటిడిఏ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకం ' జన్ మన్ ' కింద పల్నాడు ప్రాంతంలో కొన్ని గ్రామాలను మాత్రమే గుర్తించారని సర్వే నిర్వహించి.. గిరిజనులు ఉన్న మరికొన్ని గ్రామాలను ఈ పథకంలో చేర్చాలని కోరారు. జన మన్ పథకం కింద తండాల్లో అభివద్ధి కార్యక్రమాలకు అధికారులు సరైన నివేదికలు ఇవ్వాలన్నారు. గిరిజన విద్యార్థులకు హాస్టల్స్ ఏర్పాటు చేయాలన్నారు. గిరిజనులకు వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని, వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి, నిరంతర సేవలు అందించేలా చూడాలని కోరారు. గర్భిణీలకు ఉపయోగపడే ' బర్త్ వెయిటింగ్ రూమ్స్ ' ఎక్కువగా ఏర్పాటు చేయాలని, వినుకొండ కేంద్రంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.గిరిజనులకి ఉపాధి హామీ పథకం కింద పని రోజులను పెంచే విషయాన్ని పరిశీలించాలని అధికారులను కోరారు.

రాగి సుబ్బారావు చిరస్మరణీయుడు

ప్రజాశక్తి-గుంటూరు

సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు రాగి సుబ్బారావు ప్రథమ వర్ధంతి సోమవారం స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఆ పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి ఎన్.విష్ణు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.ప్రసాద్ మాట్లాడుతూ రాగి సుబ్బారావు ఐదు దశాబ్దాలపాటు విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేశారని, కార్మిక వర్గం నుండి కొద్దిమంది నాయకులలో రాగి సుబ్బారావు ఒకరని అన్నారు. ఎమర్జెన్సీ కాలములో రహస్య జీవితం ప్రారంభం నుండి పూర్తి కాలం కార్యకర్తగా అనేక ఆటుపోట్లను తట్టుకొని మొక్కవోని దీక్షతో సమసమాజం కోసం పోరాడారని ఆయన కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమంలోకి యువత వచ్చేందుకు ఆలోచన చేయాలని సూచించారు. రాష్ట్ర నాయకులు ముప్పాళ్ళ భార్గవ, సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ పోలీస్ బ్యూరో సభ్యులు మన్నహరిప్రసాద్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా విప్లవ ఉద్యమం చరిత్రలో రాగి సుబ్బారావుకు ఒక పేజీ ఉంటుందన్నారు. సభలో విరసం నాయకులు సిఎస్ఆర్ ప్రసాదు, ఓపిడిఆర్ ఆల్ ఇండియా అధ్యక్షుడు చిగురుపాటి భాస్కరరావు, ప్రజాతంత్ర వాది గోనుగుంట శ్రీనివాసరావు, ప్రొఫెసర్ అబ్దుల్ నూర్‌భాషా, కొండారెడ్డి, విద్యా పరిరక్షణ వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ పట్నాయక్ తదితరలుఉ పాల్గొని ప్రసంగించారు. సభలో రాగి సుబ్బారావుపై రూపొందించిన సావనీర్ ఆవిష్కరించారు.

సావనీర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బైక్ దొంగలు అరెస్టు

ప్రజాశక్తి - తెనాలి రూరల్

వివిధ కేసుల్లో నిందితులైన ఇరువురు వ్యక్తులను బైకు అపహరణ నిందితులుగా తేల్చి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం గత నెల 30న అర్ధరాత్రి కఠెవరం గ్రామానికి చెందిన యు.నాగసాయికృష్ణ తన పల్సర్ బైక్ అపహరణకు గురైనట్లు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన అబూకర్ బేగ్, బాలగంగాధర్ తిలక్‌ను సోమవారం అరెస్టు చేసి, వారి నుంచి పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలను కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి వారికి 15 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ముద్దాయిలపై గతంలో గుడివాడ ఒన్ టౌన్, టుటౌన్, మచిలీపట్నం, హనుమాన్ జంక్షన్, రాజమండ్రి టౌన్‌పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదైనట్లు తెలిపారు.

CHANGE OF NAME

I, **KIRANMY VAJJA** W/o V.RAMESH KUMAR R/O 29-2-174,SRI NARASIMHA KRUPA, 2/4 BRODIPET, GUNTUR - 522002. CHANGED MY NAME TO **VAJJA KIRANMAI**

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు వారి సముదాయంలో
(డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా)
ఓ.యస్. నెం. 216/2022

గన్ని రామన్న చౌదరి, తండ్రి : వెంకట నారాయణ, పెనికేరు, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా .... వాది

మరియు

నడకుదురు ప్రభాకరరావు, తండ్రి : దయానందరావు, మోరంపూడి, దుగ్గిరాల మండలం, గుంటూరుజిల్లా, దుగ్గిరాల జూనియర్ సివిల్‌జడ్జి .... ప్రతివాది

పై నెంబరు గ్రంథంలో ప్రతివాది అయిన మీపై వాది అయిన గన్ని రామన్నచౌదరి రూ. 301732.84 పై కోర్టులో వాజ్యం వేసినందున సదరు వాజ్యంలో ఇంతవరకు మీకు సమన్లు అమలు జరగకపోవటం వలన పై కోర్టువారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన చేయుచున్నాను. సదరు వాజ్యం ది.23-6-2025వ తేదీన వాయిదా అయివున్నదనియూ సదరు వాయిదారోజున మీరు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ హాజరయి మీ అభ్యంతరం తెలియజేయమని కోరుతున్నాము. లేనిచో మీకు పరోక్షంగా కోర్టువారి తీర్పు చెప్పబడునని తెలియజేయటమైనది.

ది.12-5-2025
ఆలమూరు.

ఎ.సత్యనారాయణాచార్యులు,
అడ్వకేట్, ఆలమూరు.

ప్రత్తిపాటి శరత్‌ను అరెస్టు చేసినపుడు నిబంధనలు గుర్తుకు రాలేదా?

సమావేశంలో మాట్లాడుతున్న గంగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తన అక్రమ సంపాదనకు సహకరించిన వారిని పోలీసుల అరెస్ట్ చేయ కుండా మాజీమంత్రి రజనీ వ్యవహ రించిన తీరు సిగ్గుచేటని మున్సిపల్ టిడిపి కౌన్సిల ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థాక పందరిపురంలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట ఎమ్మెల్యేగా గెలిచిన విడదల రజనీ.. తన కార్యకలాపాలకు వినియోగించుకున్న భవనానికి అద్దెకూడా కట్టలేదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు తెలిపారు. రాజకీయాలతో సంబంధం లేని ప్రత్తిపాటి శరత్‌ను అన్యాయంగా అరెస్టు చేయించినపుడు రజనీకి నిబంధనలు ఎందుకు గుర్తు రాలేదా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చిన సొంత పార్టీ ఎంపీపై రజనీ చేయించిన దాడి ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేద న్నారు. రజనీ తన హయాంలో పేట నియోజకవర్గానికి చేసిన మంచిపై బహిరంగచర్చకు రావాలని శ్రీనివాసరావు సవాల్ విసిరారు.

మత పెద్దలతో సిఐ చరణ్ సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

1వ పట్టణం పోలీస్ స్టేషన్‌లో సిఐ ఎంవి. చరణ్ ఆధ్వర్యంలో సోమవారం హిందూ, ముస్లిం, క్రైస్తవ సముదాయ పెద్దలు, దేవాలయాలు, చర్చిలు, మసీదుల ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. మతపరమైన ప్రార్థనా స్థలాలలో సిసి కెమెరాల ఏర్పాటుపై చర్చించారు. తద్వారా పవిత్ర ప్రదేశాల వద్ద భద్రతను బలోపేతం చేయడం, భక్తులు ప్రార్థనకారుల ఆస్తి, ప్రాణ రక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం, అలాగే సామాజిక సామరతను కాపాడేందుకు తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా వారు సంపూర్ణ మద్దతు తెలిపారని సిఐ చరణ్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐలు వంశీకష్ణ, అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఆలయాలు, చర్చి, మసీదుల బాద్యులు

న్యాయవాది అక్బర్ ఆలీఖాన్ మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి న్యాయవాది అక్బర్ ఆలీఖాన్ (దుబాయ్ సేట్) గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందాడు. సంతాప సూచకంగా న్యాయవాదులు సోమవారం కోర్టు విధులు బహి ష్కరించారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గం గూరి అజయ్‌కుమార్, అధ్యక్షులు మాట్లాడుతూ న్యాయవాది మృతి బార్ అసోసియేషన్‌కు తీరనిలోటు అన్నారు. సోమవారం ఉదయం సత్తెన పల్లి పట్టణంలోని బార్ అసోసియేషన్‌లో గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నాలుగు కోర్టుల పరిధిలో ఉన్న న్యాయ వాదులు కోర్టు విధులు బహిష్కరించారు. ఆయన మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అంకాళ్ళ వెంకటేశ్వర్లు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నాం

మౌనం పాటిస్తున్న న్యాయవాదులు (ఇన్‌సెట్‌లో) అక్బర్ అలీఖాన్

ఘనంగా శ్రీ భవన్నారాయణ స్వామి తిరునాళ్ల

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఇనిమెల్ల గ్రామంలో సోమవారం శ్రీ భవన్నారాయణ స్వామి తిరునాళ్లను సోమవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలనుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఆలయంలో పూజలు చేశారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వివాదాస్పద వ్యక్తులను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పోలీసులు బైండోవర్ చేశారు. గ్రామస్తులు రెండు భారీ విద్యుత్ ప్రభలను నిర్మించగా వాటిపై సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. తిరుణాలలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అరెస్టులో విడదల రజిని తీరు సిగ్గుచేటు : జనసేన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర మంత్రిగా పనిచేసి, చట్టాల పట్ల అవగాహన ఉండి, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన మాజీ మంత్రి విడదల రజిని ఇందుకు విరుద్ధంగా వివిధ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేసే క్రమంలో వ్యవహరించిన తీరు సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-క న్వీనర్ పెంటేల బాలాజి సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. పోలీసులు అరెస్టు చేయటానికి వచ్చిన సమయంలో రాద్ధాంతం చేసి, ముద్దాయిని అరెస్టు చేయనీయకుండా పోలీసు విధులను ఆటంకపరిచటమే కాకుండా ఏదో జరిగినట్లు సీన్ క్రియేట్ చేసి ప్రచార ప్రాపకాండకు తెరతీశారని మండి పడ్డారు. తాము ఎందుకు చేయకుడదని మాజీ మంత్రి రజిని అనుచరులు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేశారని గుర్తు చేశారు. బయట వ్యక్తుల వద్ద అవినీతికి పాల్పడటమే కాకుండా రజిని అనుచరుడు మానుకొండ శ్రీకాంత్ రెడ్డి సొంతపార్టీ వారి వద్ద అవినీతికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. సి.ఐ సుబ్బా నాయడుపై మాజీ మంత్రి పేర్ని నాని సభ్యత సంస్కారం గురించి, దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవ చేశారు. పోలీసు విధులకు ఆటంకం కల్పించిన విడదల రజినిపై కేసు నమోదు చేసి ఇటువంటి చర్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు.

బీమా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రతి కార్యకర్తకు కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామానికి చెందిన కొల్లి లక్ష్మయ్య, నకరికల్లు మండలం నకరికల్లు గ్రామానికి చెందిన సూర్తని ఏడుకొండలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.5లక్షల చెక్కులను ఎమ్మెల్యే సోమవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన బైబిల్ పాఠశాల తరగతులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలోని బాగ్స్ మెమోరియల్ సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ సండే స్కూల్ విద్యార్థులకు వారం రోజులు నిర్వహించిన విరామకాల బైబిల్ పాఠశాల తరగతులు ఆదివారంతో ముగిశాయి. పోటీల్లో ప్రతిభావంతులకు బహుమతుల ప్రదానోత్సవం ఆదివారం రాత్రి జరిగింది. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంధం రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

SATTENAPALLE MUNICIPALITY: SATTENAPALLE

e - Procurement Short Tender Notice

Tender Notice No.05/2025-26/E1/SAPMPLTY, Dt. 12-05-2025

1	No. of works	01 Nos.
2	Total Value of Works	15.00 Lakhs
3	Bid Document Download Starting Date	13/05/2025 11:00 AM
4	Bid Document Download End Date	16/05/2025 1:00 PM
5	Last Date & Time for receipt of bids	16/05/2025 2:00 PM
6	Bid Opening Date	16/05/2025 3:00 PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner,
SATTENAPALLE MUNICIPALITY
SATTENAPALLE

పురపాలక సంఘ కార్యాలయము, నరసరావుపేట

ఆర్.ఓ.సి.నెం. 1014/2022/ఎ4 తేది. 12-05-2025.

బహిరంగ వేలం ప్రకటన

నరసరావుపేట పురపాలక సంఘునకు సంబంధించి 6వ వార్డు బాబాపేట నందు నూతనంగా నిర్మించిన శ్రీ నాగసరపు సుబ్బరాయ గుప్తా హెూల్సేల్ వెజిటబుల్ మార్కెట్ నందలి ఖాళీ షాపు రూములకు ది. 20-05-2025న మంగళవారము సాయంత్రం.3.30 గం౹౹లకు బహిరంగ వేలము పురపాలక సంఘ కార్యాలయ ఆవరణనందు నియమనిబంధనలననుసరించి బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం పాటలు కమీషనరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన అధికారిచే గాని జరుపబడును. సదరు షాపు రూముల వేలంపాటలకు సంబంధించి బహిరంగ వేలం నిర్వహించు షాపు రూములకు సంబంధించి నాన్ రిఫండబుల్ డిపాజిట్ (డి.డి) మరియు స్వాల్వెన్సీ సర్టిఫికేట్ రిజర్వేషన్లకు సంబంధించిన ధృవీకరణ పత్రములతో గల అర్జీని కమీషనర్, నరసరావుపేట పురపాలక సంఘం వారికి ది.19-05-2025 సాయంత్రం 4.00 గం౹౹ల లోగా దాఖలు చేయవలసినదిగా తెలియపరచడమైనది. ఏ కారణము చూపకనే బహిరంగ వేలం నిర్వహణ వాయిదా వేయుటకు కమీషనర్, నరసరావుపేట పురపాలక సంఘం వారికి పూర్తి అధికారం కలదు.
ఇతర వివరములను పురపాలక సంఘ కార్యాలయ పనివేళలలో రెవిన్యూ విభాగము నందు తెలుసుకొనగలరు.

సం/- యం. జస్వంతరావు,
కమీషనరు, నరసరావుపేట పురపాలక సంఘం.

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWDA
O.P. NO. 72/2024

Between :
Shri Hindustan Mutually Aided Co-Operative Thrift and Credit Society Limited, Regd. No. AMC/GNT/DCO/2021/1127, Rep by its Authorized Person, Guntur, Guntur District .... Petitioner

AND

R1 : Ballipalli Adinarayana, S/o Chinakondaiah, D.No. 6-20, Turakapalem Village, Pedapalakaluru, Guntur, Guntur District - 522005.
R2 : Ballipalli Lakshmi, W/o Adinarayana, D.No. 6-20, Turakapalem Village, Pedapalakaluru, Guntur, Guntur District - 522005. ......Respondents

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 26-5-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 26-5-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520 004.
Cell : 9390606066

మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు పూర్తి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ముస్సాపురం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్ఓ ప్లాంట్ కొంత కాలంగా నిరుపయోగంగా మారింది. సోమవారం ప్లాంట్‌కు మరమ్మత్తులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అదేశంతో ఆర్ఓ వాటర్ ప్లాంట్‌లలో అనుభవం వున్న మండల టీడీపీ నాయకులు గల్లా బాబురావు ద్వారా కొత్త పరికరాలు అమర్చారు. మండల టిడిపి అధ్యక్షులు రమేష్ వాటర్‌ప్లాంట్ ప్రారంభించారు. వాటర్ ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన పార్టీ నాయకులు రాంబాబును ప్రజల అభినందించారు.

వాటర్ ప్లాంట్‌కు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలు, జరిమానా

ప్రజాశక్తి-ముప్పాళ్ల

హత్యాయత్నం కేసులో దొండపాడు గ్రామానికి చెందిన ముగ్గురు ముద్దాయిలకు సత్తైనపల్లి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు మూడు సంవత్సరాల కారాగార శిక్ష, రూ. 1000లు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ముప్పాళ్ల ఎస్ఐ వి.సోమేశ్వరరావు తెలిపారు. లంకెలకూరపాడు గ్రామానికి చెందిన చిట్యాల శ్రీనివాసరెడ్డి కుమార్తెను 2021లో లంకెలకూరపాడు గ్రామానికి ప్రక్కనే ఉన్న దొండపాడు గ్రామానికి చెందిన పుట్లూరి నాగేశ్వరరెడ్డి ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాల మధ్య జరిగిన గొడవలో పుట్లూరి నాగేశ్వరరెడ్డి అతని కుటుంబ సభ్యులైనా పుట్లూరి కోటిరెడ్డి, ఏరువా తిరుపతి రెడ్డి కలిసి చిట్యాల శ్రీనివాస రెడ్డిపై కత్తితో దాడిచేసి పొడిచాడు. ఈ క్రమంలో శ్రీనివాసరెడ్డి అన్న బాబుల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐలు నజీర్ బేగ్, పట్టాభిరామయ్య కేసును దర్యాప్తు చేసి సత్తైన పల్లి కోరులో చార్జ షీట్ దాఖలు చేయడంతో కేసును విచారించిన సత్తైనపల్లి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ముద్దాయిపై నేరం రుజువు కావడంతో సోమవారం తీర్పును వెలువరించింది. ముద్దాయిలకు శిక్ష పడుటలో ముప్పాళ్ల ఎస్ఐ సోమేశ్వరరావు, ఏపిపి బగ్గి నరసింహారావు,కోర్టు హెడ్ కానిస్టేబుల్ జలీల్ కీలక భూమిక పోషించారు.

నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్‌కు 452 అర్జీలు

తన భూమిని తీసుకున్నారని ఎమ్మెల్యే, కలెక్టర్‌కు విన్నవిస్తున్న రాయవరానికి చెందిన రామిశెట్టి లక్ష్మీనర్సమ్మ

ప్రజాశక్తి - మాచర్ల

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా న్యాయం చేస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చెప్పారు. పట్టణంలోని నెహ్రూనగర్ వివిఎన్ గ్రౌండ్లో నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్‌ను సోమవారం నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను కలెక్టర్‌తోపాటు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజరు గనోరె, డీఆర్వో మురళీకృష్ణ, ఆర్డీవో మురళీ, డీఎఫ్‌వో కృష్ణప్రియ, డిఎంహెచ్‌వో రవికుమార్, ప్రత్యేకాధికారి గబ్రూనాయక్, తహశీల్దార్లు కిరణ్‌కుమార్, ఫణీంద్రకుమార్, బాషా, వెంకటేశ్వరనాయక్, మేరి, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మున్సిపల్ చైర్మన్ మదార్‌షాహెబ్, ఎంపీడీవోలు ప్రసాదరావు, ఫణీంద్రనాయక్, డాక్టర్ కెపి చారి, ఐదు మండలాల అధికారులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన ప్రజా సమస్యలు

నియోజకవర్గం పరిధిలో కారంపూడి, దుర్గి, మాచర్ల రూరల్, వెల్దుర్తి, రెంటచింతల మండలాల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గత ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు, కబ్జాలు, సామాజిక పింఛన్లు, రైతు సమస్యలపై అధిక మొత్తంలో ఫిర్యాదులు అందాయి. మండలాలు వారిగా కారంపూడి - 12, దుర్గి - 65, రెంటచింతల - 25, వెల్దుర్తి-87, మాచర్ల రూరల్-111, మాచర్ల మున్సిపాలిటీ-152, మొత్తం 452 ఫిర్యాదులు వచ్చాయి.

అక్కడికక్కడే ట్రై సైకిల్ అందజేత

తనకు సదరన్ సర్టిఫికెట్ కోసం అధికారులు చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని కంచర్లగుంట శివారు గ్రామమైన మంగాపురం తండాకు చెందిన కేతావత్ రవినాయక్ ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. రవి నాయక్ దుస్థితి జిల్లా కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. 40 ఏళ్లుగా వైకల్యంతో బాధపడుతున్న తనకు కనీసం ట్రై సైకిల్ కూడా ఇవ్వలేదని బాధితడు వాపోగా తక్షణమే ట్రై సైకిల్ ఒకటి తెప్పించి ఇవ్వాలని అధికారులను కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో అధికారులు రవి నాయక్‌కు ట్రై సైకిల్‌ను ఏర్పాటు చేయటంతో దాన్ని బాధితునికి ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు.

భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నారు

మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన రామిశెట్టి లక్ష్మీనర్సమ్మకు చెందిన ఎకరంన్నర భూమిని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన అనుచరులు బెదిరించి ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారని బాధిత కుటుంబం ఫిర్యాదు చేసింది. లక్ష్మీనర్సమ్మ, ఆమె భర్తతో వచ్చి ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసి, ఆర్జీలో ఆమె గోడు వెల్లబుచ్చుకున్నారు. 30 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న రెండున్నర ఎకరాల్లో హైమావతి అనే మహిళా తమ ప్రమేయం లేకుండా ఎరకన్నరను ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారని, దీనిపై తాము ప్రశ్నించగా మాజీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు బెదిరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఒక కన్నులేదు.. పింఛను ఇవ్వండి

తనకు పింఛను ఇప్పించాలని మాచర్ల మండలం తాళ్ళపల్లి గ్రామానికి చెందిన మాచర్ల నాగరాజు విన్నవించారు. ఒక కన్ను పూర్తిగా కోల్పోయానని, తన ఇబ్బందులను వివరించగా న్యాయం చేస్తామని అధికారులు హామీనిచ్చారు.

ఏడాదికావస్తున్నా సజీవంగానే సమస్యలు : ఎమ్మెల్యే

వెనుకబడిన పల్నాడుకు జీవం పోయాలంటే అధికారుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. గ్రీవెన్స్‌లో ఆయన మాట్లాడుతూ అధికారుల సమన్వయంతోనే ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. అయితే నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై, ప్రభుత్వ, ప్రైవేటు భూములను కాజేశారని ఆరోపించారు. అధికారుల అవినీతికి ఎందరో భూ యజమానులు రోడ్డున పడ్డారన్నారు. అక్రమార్కులు ఆన్‌లైన్ పేర్లు మార్పు చేసి, భూ యజమానుల ప్రమేయం లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొందారన్నారు. పోలీసుల కూడా కొన్ని కీలక కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ట్రాన్స్ ఫార్మర్లను దొంగలిస్తే వాటిని రికవరీ చేయడంలో అలసత్వం వహిస్తున్నారని చెప్పారు. మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు భూములు, స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయని, వాటిపై దృష్టిసారిస్తే చాలా మేరకు ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో భూ అక్రమణలు, నకిలీ భూ పత్రాలతో రుణాలు, నివేశ స్థలాలు, ఇళ్ల కబ్జాలు వంటివి పెద్దఎత్తున జరిగాయని, ఆ సమస్యలు అన్నీ నేటికీ సజీవంగానే ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోవడం వలనే ప్రజలు తనను వెతుక్కుంటూ వస్తున్నారని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో రేషన్ బియ్యం సరిగా అందడం లేదని, సివిల్ సప్లై అధికారుల దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. అందించాల్సిన నిధులు, సబ్సీడీలను వెంటనే అందేలా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు.

కేతావత్ రవి నాయక్‌కు ట్రైసైకిల్‌ను అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ఎస్పీ గ్రీవెన్స్‌కు 75 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిలా : నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజల నుండి 75 అర్జీలను ఎస్పీ కె.శ్రీనివాసరావు స్వీకరించారు. వీటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

చదువుకు దూరమవుతున్నారు.. అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో గల అరుంధతి కాలనీ, మహాలక్ష్మి కాలనీల్లో అంగన్వాడి కేంద్ర ఏర్పాటు చేయాలని సిపిఎం కోరింది. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినుకొండ తహశీల్దార్ సురేష్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రెండు కాలనీలో ఎస్సీ, ఎస్టీలు 350 కుటుంబాలు, సుమారు వెయ్యి మంది జనాభా ఉన్నారని, 2006 నుండి వీరు ఇక్కడ ఉంటున్నారని తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలు 150 మంది వరకు ఉన్నారని, వీరికి పాఠశాల లేక చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. కాలనీలో అంగన్వాడి కేంద్రం లేదని, గతంలో అనేకసార్లు ఐసిడిఎస్ అధికారులకు స్థానికులు విన్నవించారని తెలిపారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటప్పయ్య, పెనుమాల వెంకటేశ్వర్లు, రాజవరపు ముని వెంకటేశ్వర్లు, ఎం.నారాయణ పాల్గొన్నారు.

బోర్ల సమస్య వల్లే గృహ నిర్మాణం వెనకపట్టు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల లేఔట్స్‌ను హౌసింగ్ పిడి బి.ఎ. రవీంద్ర సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ లేఔట్స్‌లో బోర్లు ఎండిపోవడం, ఇటీవల బోర్లు చోరీకి గురికావడంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మించుకోలేకపోతున్నట్లు గుర్తించామన్నారు. కాంట్రాక్టర్లు వారికి ట్యాగ్ అయిన గృహాలు కూడా నిర్మించలేకపోతున్నారని చెప్పారు. త్వరలో నివేదికను తయారుచేసి కలెక్టర్‌కు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డిఈ బాలాజీ నాయక్, ఏఈ సాతులూరి మరియదాసు, వర్క్ ఇన్స్పెక్టర్‌లు ఆలీ, తేజ పాల్గొన్నారు.

15న పిడుగురాళ్లలో గ్రీవెన్స్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించుకునేందుకు పిజిఆర్ఎస్ మంచి అవకాశమని పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి మురళీధర్ అన్నారు. పట్టణంలోని జెడ్‌పి పాఠశాలలో ఈ నెల 15న నియోజకవర్గ స్థాయి పిజిఆర్ఎస్ నిర్వహించనున్న నేపథ్యంలో ఆయన సోమవారం పరిశీలించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన గ్రీవెన్స్‌ను వేసవి దృష్ట్యా నియోజకవర్గ పరిధిలో నిర్వహించబోతున్నామని తెలిపారు. 15న కలెక్టర్, ప్రజా ప్రతినిధులు సహా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం హాజరవుతుందని, గురజాల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజలు వారి సమస్యలను విన్నవించాలని సూచించారు. అర్జీలను రాసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. పరిశీలనలో తహశీల్దార్ మధుబాబు, మున్సిపల్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

యడ్లపాడు తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న పొగాకు రైతులు, నాయకులు

నాదెండ్ల మండలంలో రైతులతో మాట్లాడుతున్న రైతు, కౌలురైతు సంఘాల నాయకులు

పొగాకు కొనాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి - యడ్లపాడు

నల్ల బర్లి పొగాకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. కంపెనీలు, ప్రభుత్వం నాణ్యత సాకుచూపి కొనడం లేదని, ప్రైవేటు వ్యాపారులకు సైతం అమ్ముకోకుండా చేస్తున్నారని విమర్శించారు. వీరికి రైతు, ప్రజా సంఘాలు మద్దతు తెలిసి ధర్నాలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, సిపిఐ నాయకులు డి.వరహాలు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి నల్లబర్లికి మద్దతు ధర నిర్ణయించాలని, రూ.15 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిధిలో 5 వేల ఎకరాల్లో ఈ ఏడాది పొగాకు సాగైందని, సాగుదార్లంతా చిన్న సన్న కారు రైతులేనని, పొగాకును భద్రపరుచుకునే అవకాశమూ వారికి లేక పొలాల్లోనే ఉంచాల్సి దుస్థితి నెలకొందని వివరించారు. పొగాకు రైతులకు న్యాయం జరిగే వరకు ఆందోళనను దశల వారిగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ జె.విజయశ్రీకి వినతిపత్రం ఇచ్చారు.

15న కలెక్టరేట్ వద్ద ధర్నా

15న కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరావాలని నాదెండ్ల మండలంలోని పలు గ్రామాల్లో రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని తూబాడు, చిరుమామిళ్ల, జంగాలపల్లి, చందవరం, సాతులూరు, కనపర్రు గ్రామాల్లో రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ గతేడాది మాదిరే ఈ ఏడాది కూడా రూ.15 వేలకు తగ్గకుండా ధర ఉంటుందని భావించి రైతులు బంగారం తాకట్టుపెట్టిమరీ నల్లబర్లి పొగాకు సాగుచేశారని, తీరా ధరలేక ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. రెండు నెలలుగా అనేక ఆందోళనలు చేశామని, రైతుల సమస్యలను ఎమ్మెల్యే, సిఎం చంద్రబాబుకు విన్నవించగా వారు సానుకూల ప్రకటన చేశారని తెలిపారు. రూ.15 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని పొగాకు కంపెనీలకు ప్రభుత్వం చెప్పిందని, పంట మొత్తం కొనాలని ఆదేశించిందని తెలిపారు. అయితే ఇవేమీ అమలు కావడం లేదన్నారు. నిల్వ చేసిన పొగాకుపై బ్యాంకులు 90 శాతం వడ్డీ లేని రుణాలివ్వాలని, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. ఈ అంశాలపై 15న నరసరావుపేట కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పొగాకు రైతులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, రైతులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పేదలు, వినతిపత్రం, దరఖాస్తులు అందజేస్తున్న వ్యవసాయ, చేనేత కార్మిక సంఘం నాయకులు, ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు

ప్రభుత్వభూముల్లో నివశిస్తున్న అందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి రూరల్ గ్రామాలలో ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకొని నివాసముంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు అన్నారు. వివిధ రకాల ప్రభుత్వ భూములు ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి అప్పారావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మంత్రి, స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వివిధ రకాల భూముల్లో నివాసం ఉంటున్న వారందరికీ ప్రభుత్వం ఉన్న ఇబ్బందులను తొలగించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు గ్రామ పరిధిలోని నిమ్మగడ్డ రామ్మోహన్ రావు నగర్, వైయస్సార్ నగర్, కాజ గ్రామంలోని పుల్లయ్య నగర్, చిన్న కాకాని వివిధ గ్రామాల్లో వివిధ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో ఇల్లు వేసుకొని నివాస ముంటున్న పేదలకు పట్టాలు ఇచ్చారన్నారు. గ్రామాల్లో చెరువు పోరంబోకు స్థలాల్లో ఇల్లు వేసుకొని నివాస ముంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు వి.వి. జవహర్‌లాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి భూమిలో నైనా ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలందరికీ పట్టాలిస్తానని ఇచ్చిన హామీని మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా పాత తహశీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని తహశీల్దార్‌కు వినతి పత్రాలు, దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆగస్టులో ఆత్మకూరు వరకు సర్వే చేసి పట్టాలిస్తామని తెలియజేశారు. గ్రామాల్లో కూడా సర్వే చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి.రామారావు, అధ్యక్షులు కె.వెంకటేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యు.దుర్గారావు, కె.బాబు వరప్రసాద్, సి.హెచ్. సీతా రామాంజనేయులు, అజయ్, కాజా శివశంకర రావు, నరసింహారావు, ఎస్.నిర్మల, కె.గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - తాడేపల్లి

లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని మున్సిపల్ కార్మికులు పని విరామ సమయంలో సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మే 20 న జరిగే కార్మిక సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కార్మికులకు ఉరి తాళ్లుగా మారే లేబర్ కోడ్ లను తక్షణం ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల ఏర్పాటు గుర్తింపు, బేరసారాలు, సమ్మె హక్కు తో సహా ఆందోళన పోరాటాలు కలిగి ఉన్న హక్కులను లేబర్ కోడ్స్ మింగేస్తాయని ఆందోళన వెలిబుచ్చారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం, 17 అంశాల చార్టర్ ఆఫ్ డిమాండ్ ల సాధన కోసం మే 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని రవి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు స్వర్ణకుమారి కె.మరియమ్మ శాంతకుమారి జయలక్ష్మి సుజాత ఉషారాణి సునీత తదితరులు పాల్గొన్నారు.

20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న ముత్యాలరావు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని తదితర డిమాండ్లతో ఈనెల 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ముత్యాలరావు పిలుపునిచ్చారు. సోమవారం గుంటూరు మున్సిపల్ వర్కర్స్ మస్టర్ పాయింట్‌లలో నిర్వహించిన గేటు మీటింగ్‌లో ముత్యాలరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తే భవిష్యత్‌లో కార్మికులు సంఘాలు కూడా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండదన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. యూనియన్ నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మే 20న స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగే ప్రదర్శనలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంగమ్మ, రూతు, మీసాల ఝాన్సీ, భూలక్ష్మి, కోటేశ్వరరావు, బాబు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దు చేసి, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులు

ముఠా సమావేశంలో పాల్గొన్న కార్మికులు

కాలరాస్తుందని గుంటూరు నగర ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెంగా కేంద్ర జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక జిటి రోడ్డులోని కలప అడితీల వద్ద ముఠా కార్మికుల జనరల్ బాడీని సమావేశం జిలానీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం అనంతరం టింబర్ డిపో అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డికి సమ్మె నోటీసు అందచేశారు. సమావేశంలో మేస్త్రులు వెంకటేశ్వర్లు, హుస్సేన్, సైదా, వలి హసన్, పీరు, బూరాన్ సాహెబ్ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను నిరసిస్తూ ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.రాజా రమేష్, వీఆర్‌ఏ మండల కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

పెదకాకానిలో

వడ్డేశ్వరంలో మాట్లాడుతున్న పల్లె కృష్ణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కనీస వేతన చట్ట ప్రకారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులను కలిసి, మే 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్, సుబ్రమణ్యం, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని గొడవర్రు, పెద్దకొండూరులలో ఏర్పాటు చేసిన గ్రూపు మీటింగ్‌లలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో కుంపటి బుల్లయ్య బండ్లపల్లి సూర్యప్రకాశరావు, బి.విజయ కుమార్, జి.రమేష్, ఎస్.బుజ్జి, ఎం.రామ్ చరణ పాల్గొన్నారు.

దుగ్గిరాల మడలం గొడవర్రులో ప్రచారం

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్

లేబర్ కోడ్స్ వద్దు.. కనీస వేతనం ముద్దు

ప్రజాశక్తి - కొల్లిపర

లేబర్ కోడ్స్ వద్దు.. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కొల్లిపర మండల కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సిఐటియు మండల అధ్యక్షురాలు ఎం.జయప్రద అధ్యక్షతన సమావేశం జరిగింది. బాబు ప్రసాద్ మాట్లాడుతూ లేబర్ కోడ్లు అమలు అయితే కార్మిక చట్టాలు వర్తించవని కార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టబడే పరిస్థితి వస్తుందని తెలిపారు. సంఘం పెట్టుకునే హక్కు లేకుండానే పోతుందని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోట చంద్రశేఖర రావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి, శేషారత్నం, ఎం.వసంతకుమారి, వరలక్ష్మి, కుర్రా శివ లీల, అరుణ, తిరుపతమ్మ, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

భారతదేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మేడికొండూరు పంచాయతీ కార్మికులు మే 20వ తేదీన సమ్మెలో పాల్గొనేందుకు ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి వెంకట రవీంద్రనాథ్‌కు సమ్మె నోటీసుసోమవారం అంద జేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కనీస వేతనం రు.26వేలు చేయాలని 132, 142, 680జీవోలను, టెండర్ సమస్యలను పరిష్కరించి అమలు చేయాలని, పదో తారీకు లోపల వేతనములు ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.శివ బాబు, కె.సైదమ్మ, వెంకటేశులు, మార్కు రమేష, బాలకోటయ్య, సుబ్రహ్మణ్యం, కొలుదారి సంఘ నాయకులు బొట్ల రామకృష్ణ పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి- తాడేపల్లి

డాన్ బాస్కో నవజీవన బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అమరావతి చిగురు బాలల గ్రామంలో నెలరోజుల సమ్మర్ క్యాంపును ఆ సంస్థ డైరెక్టర్ రత్న ఫాదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులో పిల్లలందరూ అన్ని విషయా లలో బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. మీ బంగారు భవిష్యత్తుకు మీ విలువైన సమయాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ నెల రోజుల సమ్మర్ క్యాంపులో సైబర్ క్రైమ్, బాలల హక్కులు, లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ స్టాఫ్, తదితర జిల్లాల పిల్లలు పాల్గొన్నారు.

రేపటితో ఎపిఎడ్‌సెట్ దరఖాస్తుల ముగింపు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపి ఎడ్ సెట్ - 2025కి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీతో గడువు ముగుస్తుందని ఏపిఎడ్ సెట్ రాష్ట్ర కన్వీనర్ ఆచార్య ఏవీఎస్ స్వామి తెలిపారు. రెండు సంవత్సరాల కాలపరిమితి గల బీఈడీ కోర్సులలో ఏపి ఎడ్‌సెట్ 2025 ద్వారా 2025 - 26 విద్యా సంవత్సరంలో బీఈడీ కోర్సుల్లో ప్రవేశం కొరకు ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆచార్య స్వామి కోరారు. వెయ్యి రూపాయల అపరాధ రుసుంతో 19 తేదీ వరకు, 2000 రూపాయల అపరాధ రుసుంతో ఈనెల 24 వరకు, నాలుగు వేల రూపాయల అపరాధ రుసుంతో ఈనెల 24 నుండి 26 వరకు, పదివేల రూపాయలు అపరాధ రుసుంతో మే 27 నుండి జూన్ మూడవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మే 30వ తేదీ నుండి దర ఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అని జూన్ 5వ తేదీ మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

రైతులకు కిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించండి

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రైతాంగం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి సూచించారు. సోమవారం మాచర్ల పట్టణంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రకతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ అధ్వర్యంలో ప్రకతి వ్యవసాయం చేసే రైతులకు వేసవిలో పచ్చిరొట్టెకు బదులుగా దుక్కుల్లో వాడుకునే 30 రకాల ధాన్యాలతో కూడిన కిట్లును పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి అందజేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు పీజీఎస్ సర్టిఫికెట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే విధంగా మాచర్ల నియోజకవర్గంలో ఒక వ్యవసాయ క్షేత్రాన్ని ఫైలెట్ ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి, ప్రాజెక్ట్ మాస్టర్ ట్రైనర్ వినోదా, సిబ్బంది అబ్దుల్ నబీ, వాణీ, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కవి కమలారామ్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

కవి కమలారామ్‌కు కవిరత్న అవార్డుతో ఘన సన్మానం

ప్రజాశక్తి - వినుకొండ

శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్, కొల్లి రమావతి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ జాతీయ సీఈఓ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన ఈనెల 10, 11వ తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు పట్టణంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితి సంబరాలు, సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్న పట్టణానికి చెందిన ప్రముఖ కవి, జాషువా సాంస్కతిక సమాఖ్య గౌరవాధ్యక్షులు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు కమలారామ్‌ని కవిరత్న అవార్డుతో.. జాతీయ సీఈఓ ప్రతాప్, బీజేపీ నాయకురాలు హారిక , జాతీయ కన్వీనర్ రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి, జాతీయ కార్యదర్శి పార్ధసారధి, ప్రముఖులు సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ సీఈఓ ప్రతాప్ మాట్లాడుతూ శ్రీశ్రీకళా వేదిక కవులను ప్రోత్సహించి తెలుగు భాషను బతికించేందుకు సంస్కృతిని చాటి చెప్పేందుకు నిరంతరం సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రపంచ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు గడిస్తూ.. ప్రశంసలు అందుకుంటున్న ఏకైక సంస్థ అని అన్నారు. కమలారామ్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ఎంతోమంది కవులను అవార్డు లిచ్చి ప్రోత్సహిస్తున్న ఘనత కత్తిమండ ప్రతాప్‌కే దక్కుతుందని అభినందించారు. అవార్డు అందుకున్న కమలారామ్‌ను పట్టణ ప్రముఖులు, కవులు, మిత్రులు అభినందించారు.

విజువల్ వికలాంగుల దరఖాస్తులకు పరీక్షలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

విజువల్ వికలాంగ పెన్షన్ దరఖాస్తుదారులు ఈనెల 14వ తేదీన నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్షల కొరకు హాజరు కావాలని ఎండిఓ సోమ యాజులు ఒక ప్రకటనలో తెలిపారు. విజువల్ సమస్యతో ఉండి తమకు పెన్షన్ కావాలని దరఖాస్తు చేసుకున్న వారందరూ బుధవారం ఉదయం 9 గంటలకు ఆసుపత్రి వద్దకు రావాలని కోరారు. నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి పెన్షన్‌కు అర్హత ఉందో లేదో నిర్ణయిస్తారని సోమయాజులు వివరించారు.

బాలల హక్కులను బాధ్యతతో పరిరక్షించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

పలు అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ

అంగన్వాడీ సెంటర్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న పద్మావతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాలల హక్కులను బాధ్యతగా భావించి పరి రక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి కోరారు. సోమవారం ఆమె సాతులూరు, జొన్నలగడ్డ, పెట్లూరివారి పాలెం, పమిడిపాడు, ఉప్పలపాడు గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సాతులూరు సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నుండి సరఫరా అవుతున్న పౌష్టికాహారం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అందించాల్సిన బాధ్యత ఐసిడిఎస్‌లపై ఉందన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున చిన్నారులపై దృష్టి ఉంచి సరైన సమయంలో పాలు, గుడ్డు అందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రం బావి సమీపంలో కాకుండా వేరే ప్రాంతానికి మార్చాలని ఆదేశించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు, అంగన్వాడి కేంద్రాలను బాధ్యతాయుతంగా జవాబుదారితనంతో బాలల హక్కులను పరిరక్షించాలని అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం అంగన్వాడి సెంటర్లలలో రికార్డులను పరిశీలించి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న టిహెచ్ఆర్ టేక్ హోమ్ రేషన్ సక్రమంగా అందుతున్న తీరు తల్లులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల్లో సృజనాత్మక పెంచే విధంగా ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలన్నారు. పదవ తరగతి పూర్తి అయిన పిల్ల లందరూ కూడా కెజిబివి, గురుకులంలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలను నిర్మూలించాలని, దానిలో భాగంగా ఏ ఒక్కరూ బడి బయట పిల్లలు ఉండకూడదని ఆర్‌టిఈ యాక్ట్ ప్రకారం బడిలోనే ఉండాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా బాలల హక్కులను పరీక్షించే విధంగా స్కూల్లో అడ్మిషన్లు తీసుకునే లాగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఓ ఉమామహేశ్వరి, నాదెండ్ల సిడిపిఓ శాంతకుమారి సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆశాలను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశలుగా మార్పు చేయాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్స్ సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రొంపిచర్ల మండల కార్యదర్శి సరికొండ వెంకటేశ్వరరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ రొంపిచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాన్ని రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వర

డాక్టర్ జగన్ నరసింహారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆశాలు

రాజు మాట్లాడుతూ కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలని చట్టబద్ధమైన సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలను కార్మికులుగా గుర్తించి ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో చనిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆశా వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు.

రుణం తీర్చుకోలేనిది తల్లి ప్రేమ

వాసవి వయోవృద్ధాశ్రమ అధ్యక్షులు పోలిశెట్టి పిచ్చయ్య

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మనల్ని కనీ, పెంచీ, ఇంతవాళ్లను చేసిన అమ్మకు ఏమిచ్చినా తల్లి రుణం తీరదని, తల్లి రుణం తీర్చగల బిడ్డలెవరూ ఈ లోకంలో పుట్టలేదని, అందుకే కడవరకూ ఆమె ముఖంలో సంతోషం ఉండేలా చూసుకోవాలని మాచర్ల వాసవి వయో వృద్ధాశ్రమ అధ్యక్షులు పోలిశెట్టి పిచ్చయ్య అన్నారు. అంతర్జాతీయ మాతృమూర్తి దినోత్సవ సందర్భంగా వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎన్ని తరాలు మారినా.. యుగాలు మారినా.. మారని ప్రేమ, వెలకట్టలేని సంపద.. అమ్మ ప్రేమేనని, మనం చేసే ఏ పనిలోనైనా మంచిని మాత్రమే వేతికే గొప్ప సహనశీలి, త్యాగమూర్తి మాతృమూర్తి ఒక్కరేనని, అమ్మ మానవజాతి మనుగడకే ప్రాణం పోసిందనీ అన్నారు. కనిపించని దైవం కన్నా కనిపెంచిన తల్లిదండ్రులే మిన్న! ఈ లోకంలో అన్నింటి కన్నా అమూల్యమైనది, అతి మధురమైనది, అనంతమైనది అమ్మప్రేమ అని వివరించారు. అనంతరం వృద్ధులను సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, వాసవి క్లబ్ లక్ష్మి చెన్నకేశవ అధ్యక్షులు రిటైర్డ్ ప్రొఫెసర్ భవనారి సత్యనారా యణ, వాసవి క్లబ్ నాయకులు మేడం నాగేశ్వరావు, వృద్ధాశ్రమ కమిటీ సభ్యులు మేడా వెంకటలక్ష్మి, పరిటాల ధనలక్ష్మి, చుండూరు సత్యనారాయణ, పోలూరి సత్యనారాయణ, కోలిశెట్టి నాగేశ్వర పాల్గొన్నారు.

గార్లపాటి దాసుకు" సేవా భూషణ్ " అవార్డు

ప్రజాశక్తి - క్రోసూరు

విజయవాడలో కౌతా పూర్ణానంద కళావేదికలో తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు గ్రామానికి చెందిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనరబుల్ చైర్మన్ గార్లపాటి దాసుకు సేవా భూషణ్ అవార్డును రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. పల్నాడు జిల్లాలో, రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా దళిత గిరిజన వర్గాలకు గార్లపాటి దాసు చేసిన సేవలను గుర్తించి ఆ వర్గాలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించినందుకు గాను గార్లపాటి దాసుకు సేవా భూషణ్ అవార్డును అందించడం జరిగిందని తెలుగు కళా రత్నాలు సేవా సంస్థ సీఈవో డాక్టర్ యువిరత్నం అంతర్జాతీయ ప్రోగ్రాం డైరెక్టర్ అండ్ కన్వీనర్ డాక్టర్ ధనాసి ఉషారాణి తెలిపినారు. గార్లపాటి దాసు మాట్లాడుతూ నా సేవలను

సేవా భూషణ్ అవార్డు అందుకుంటున్న గార్లపాటి దాసు

గుర్తించి నాకు సేవభూషణం అవార్డు అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మాజీ సభ్యురాలు నన్నేపాగ ప్రశాంతి. పల్నాడు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దిటి పౌలేష్. బంక శ్రీనివాసరావు. యాసారపుబాబు. సత్తెనపల్లి డివిజనల్ సభ్యులు వేల్పుల అఖిల్. గురజాల డివిజన్ సభ్యులు రాయనుతల సురేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పత్తిపాటిని కలిసిన డాక్టర్ శ్రీనివాసరావు

ఎమ్మెల్యే పత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఏరియా ఆసుపత్రికి నూతనంగా సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ శ్రీనివాసరావు శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో సోమవారం కలిశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాటి నూతనంగా నియమితులైన డాక్టర్‌ను అభినందించారు. ఆసుపత్రి అభివృద్ధికి, పేషెమెట్లకు మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు. అందుకు అవసరమైన స్టాఫ్, వైద్య పరికరాలు గురించిపై అధికారులతో మాట్లాడి అతి త్వరలోనే అందజేసే విధంగా చర్యలను తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాతృ దినోత్సవ వేడుకల్లో ఎస్ సంధ్యారాణి, తదిరులు

ప్రేమను పంచే దైవం అమ్మ

అర్బన్ ఎస్ఐ సంధ్యారాణి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పిల్లలకు ప్రేమను పంచే దైవం అమ్మ అని అర్బన్ ఎస్ఐ సంధ్యారాణి అన్నారు. స్థానిక క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో మాతృ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన అర్బన్ ఎస్ఐ సంధ్యారాణి మాట్లాడుతూ కష్ట, నష్టాలను, బాధలను అన్నింటిని తమ మనస్సులో పెట్టుకుని పిల్లలకు ప్రేమను పంచే గుణం అమ్మకు మాత్రమే ఉందన్నారు. అలాంటి అమ్మ,నాన్నల కలలను సాకరం చేసే బాధ్యతను పిల్లలు తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్ధులచే తల్లులకు పాద సేవ గావించారు. పలువురు విద్యార్ధులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డైరక్టర్ రామక్రిష్ణ, శ్రీధర్‌గుప్తా, ప్రిన్సిపాల్ హనుమంతురావు, హరిష్‌చంద్ర, రోటరి క్లబ్ అధ్యక్షురాలు కె క్రిష్ణకుమారి, శివపార్వతి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - క్రోసూరు

విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం ఆపరేషన్ విభాగం వారు సోమవారం పల్నాడు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ డా. పి.విజయ కుమార్ ఆద్వర్యంలో క్రోసూరు, అందుకూరు, కొత్తూరు, పీసపాడు, గుడిపాడు, బయ్యవరం, విప్పర్ల, నాగవరం, గరికపాడు నందు విస్తత తనిఖీలు నిర్వహించారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ . వెంకటేశ్వరరావు డి.పి. ఇ, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్‌రాంబోట్లు, సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో 39 మంది అధికారులు, 114 మంది సిబ్బంది, 39 బందాలుగా ఏర్పడి 2478 సర్వీసులు తనికి చేసి మీటరు లేకుండా డైరెక్టుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 12 మందికి రూ 0.24 లక్షలు 2. మీటరు ఉన్నపటికీ అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 4 మందికి రూ 0.22 లక్షలు 3. అనుమతించిన కేటగిరి కాక ఇతర కేటగిరి లో విద్యుత్ వాడుకుంటున్న 5 మందికి రూ 0.13 లక్షలు 4. అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 84 మందికి రూ 1.94 లక్షలు మొత్తం రూ. 2.53 లక్షలు అపరాధ రుసుము విధించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ చౌర్యం సామజిక నేరం అని విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులకు 9440812263, 9440812360, 9440812361 నెంబర్ల కు నేరుగా లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వివరాలను గోప్యంగా ఉంచబడతా యని అన్నారు. దాడులలో డిఈఈ కె. రవికుమార్, డిఈఈ యన్. మల్లిఖార్జున ప్రసాద్, డిఈఈ కె .రాజశేఖర్ బాబు, ఏఈ కె .కోటేశ్వర రావు, ఏఈ ఏ. సతీష్ కుమార్, ఏఈ. శివశంకర్, ఆపరేషన్ ఏఈ యం. బసవరాజు, ఆపరేషన్ డిఈఈ అండ్ ఏఈఈ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం

ప్రజలకు సిపిఆర్‌పై అవగాహన నిర్వహించిన నర్సింగ్ విద్యార్థులు

ప్రజాశక్తి - మంగళగిరి

డాక్టర్లతో పాటు 24 గంటలు శ్రమించే నర్సుల ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందని ఎయిమ్స్ డైరెక్టర్ అహంతేమ్ తెలిపారు. మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ నర్సస్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అహంతేమ్ శాంతి సింగ్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఎయిమ్స్ ఆవరణలో ప్రారంభమైన ర్యాలీ మంగళగిరి పట్టణ గౌతమ్ బుద్ధ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం సిపిఆర్ విశిష్టతను

సిపిఆర్ పై అవగాహన కల్పిస్తున్న నర్సులు

ప్రజలకు తెలిసేలా నర్సింగ్ విద్యార్థులు అవగాహన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అహంతేమ్ శాంతి సింగ్ తదితరులు మాట్లాడుతూ ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మంగళగిరి ఎయిమ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలకు అవగాహన కలిగేలా ఎయిమ్స్ డాక్టర్లు నర్సింగ్ జూనియర్ వైద్యులచే రక్తదానం, అవయవ దానాలపై అవగాహన కలిగిస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు. ప్రజలకు 24 గంటలు ఆరోగ్య సేవలు అందించడలో నర్సులు చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎయిమ్స్ వైద్య బృందం ఈరోజు ప్రపంచ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని వారిచే బిఎల్ఎస్ పై అవగాహన కలిగిస్తూ సిపిఆర్ ఎలా చేయాలన్న దానిపై ప్రజలకు ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించామని అన్నారు.

వైభవంగా భావన్నారాయణ స్వామి రథోత్సవం

ప్రజాశక్తి - పొన్నూరు

పట్టణంలో శ్రీ భావనారాయణ స్వామివారి రథోత్సవం సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరుగుతోంది. వేలాది మంది భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరు కుని స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి, వేద పండితుల మంత్రో చ్ఛారణల మధ్య రథోత్సవాన్ని ప్రారంభించారు. పలువురు వ్యాపార సంస్థల వారు మజ్జిగ పులిహోర దద్ధోదినం చక్కెర పొంగలి కూల్డ్రింక్స్ చల్లని పానీయాలు భక్తులకు ఉచితంగా అందజేశారు. దేవస్థాన ఈవో ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. అర్బన్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

మజ్జిగ పంపిణీ చేసిన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజాశక్తి - పొన్నూరు

భావనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమా శంకర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ కళ్యాణ మహెూత్సవానికి మజ్జిగ మరియు మంచినీళ్లు ఏర్పాటు చేయటం జరుగుతుంది ఈ కార్యక్రమానికి సహకరించిన దాత ఆర్మీ శీను బ్యాటరీస్ గుంటూరు అధినేత తిరుమలశెట్టి ఉదయలక్ష్మి గారి సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఉదయలక్ష్మి గారికి వారి కుటుంబ సభ్యులకు కఅతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో , ట్రెజరరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ పందిటి భాస్కర్ శారద కోసన శ్రీనివాస్, పవన్ మాస్టర్ తిరుమల శెట్టి ఉమాశంకర్ ప్రసన్న , జాహ్నవి మేఘనాథ్ తదితరులు పాల్గన్నారు.

వసతి గృహాల్లో దోమల నివారణా చర్యలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక రావి రవీంద్రనాథ్ నగర్ గిరిజన బాలికల వసతి గృహం, షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో దోమల నివారణకు మలేరియా విభాగం సహకారంతో సోమవారం మలాథియాన్ మందును పిచికారిచేశారు. విద్యార్థులకు దోమల ద్వారా ఎలాంటి వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పట్టణ మలేరియా సబ్ యూనిట్అధికారి ఎస్ ఉమాకాంత్, ఎ చంద్రమౌళి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరావు, బి.మల్లేశ్వరరావు, దాసరి శివనాగమల్లేశ్వర రావు, షేక్ నవీద్, షేక్ రషీద్, రాజ్యం యాజలిలత, ఆశాకార్యకర్త శ్యామల, యశోదమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వం లెదర్ పార్కులను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో మాదిగల అభ్యున్నతికి లెదర్ పార్కుల నిర్మాణం కోసం ప్రభుత్వం వివిధ జిల్లాల్లో కేటాయించిన 742 ఎకరాల భూమి ఉందని, ప్రభుత్వం చొరవ తీసుకొని లెదర్ పార్కుల నిర్మాణం జరపాలని ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు అన్నారు. చర్మకారుల సమస్యలపై రాష్ట్రంలో నాలుగు విడతలుగా రాష్ట్ర పర్యటన ముగించుకున్న బుల్లాను సోమవారం స్థానిక తెనాలి రోడ్డులోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద చర్మకారుల నాయకులు సత్కరించారు. అనంతరం బుల్లా మాట్లాడారు. గత ఏడాది అక్టోబర్ నుండి రాష్ట్రంలో నాలుగు విడతలుగా పర్యటించి ఆయా ప్రాంతాల్లోని చర్మకారుల సమస్యలను, ప్రభుత్వం లెదర్ పార్కులకు కేటాయించిన ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలతో కూడిన వినతి పత్రాలను ఆయా జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళతామన్నారు. రాష్ట్రంలో 19 జిల్లాలలో లెదర్ పార్కుల నిర్మించుటకు

రాజారావును సత్కరించిన నాయకులు

ప్రభుత్వం కేటాయించిన 742 ఎకరాల భూమి సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం లెదర్ పార్కుల నిర్మాణానికి ముందుకు రావాలని బుల్లా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ చర్మకార సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పి.రాజశేఖర్, నాయకులు కె.సుబ్బారావు, కె.రవికుమార్, ఎస్.ప్రకాష్, ఎన్.కె.రాజు, కె.కాశిం పీరా తదితరులు పాల్గొన్నారు.

యువత విలువలతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

యువతీ యువకులు విలువలతో కూడిన ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. రాజధాని గ్రామం నెక్కల్లు వద్ద నిర్మించిన బ్రహ్మకుమారి ఆశ్రమం యు పి ఆర్ సి లో సోమవారం నాలుగవ శక్తి స్వరూప కన్యల బటీ కార్యక్రమం జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు వివిధ కళారూపాలను ప్రదర్శించారు. బ్రహ్మకుమారి ఆశ్రమంలో తాము పొందిన శిక్షణ ద్వారా జీవితంలో వారు ఏ విధంగా రాణించారో వివరించారు. క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో మంచి వ్యక్తిత్వాన్ని కలిగి ఉండేలా బ్రహ్మకుమారీల సంస్థలు యువతి యువకులను తీర్చిదిద్దుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీల యుపిఆర్‌సి డైరెక్టర్ బ్రహ్మకుమారి శాంత, అరుణ, భారతి, జయ, పద్మజ, రజని, రాధ, టిడిపి నాయకులు రామినేని గోపాలకృష్ణ రాజధాని రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాధా రంగా నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం రాధా రంగా నగర్‌లో సోమవారం ఉదయం ఆరోగ్య సంజీవని ద్వారా 65 మందికి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు మాట్లాడుతూ రాధా రంగా నగర్ ప్రాంతంలో అనారోగ్య బాధితులకు మంగళగిరి శాసనసభ్యులు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో వైద్యులు ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందజేశామన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన ఉచితంగా సమస్యలను పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు, తెలుగుదేశం నాయకులు చావలి సురేష్, కామినేని సాంబశివరావు, షేక్ నాగూర్ వలి, ఎర్రం శెట్టి గణేష్, కోనపు రెడ్డి దామోదర్, కాట్రగడ్డ లక్ష్మి, నాగరాజు, ఎర్రం శెట్టి వెంకన్న, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

160వ రోజుకు చేరిన ఎసిసి ఫ్యాక్టరీ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 160 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు కనీసం న్యాయస్థానాల తీర్పులకైనా విలువ నివ్వాలని కోరారు. కోర్టు ఉత్తర్వులను ప్రభుత్వ అధికారులైన అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆ దిశగా చర్యలు గైకొనాలని, లేనట్లయితే న్యాయమూర్తుల ముందు నిలబడాలి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.గురవయ్య, ఎస్.కె.సుభాని, ఎం.డి

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

.ఇస్మాయిల్, కె.అగ్గయ్య, వై.రమాదేవి, టి.దుర్గా భవాని, ఎం.శివకుమారి, ఈ. శారమ్మ, పి.ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న నాయకులు

ఉచితంగా మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమబుద్ధా రోడ్డులో సోమవారం ఉచిత మజ్జగ పంపిణీ చేశారు. శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్, శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు నేతృత్వంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నంగళం ప్రసాద్, కర్నాటి శివసత్యనా రాయణ, నల్లమోలు నాగరాజు, రమాదేవి, నల్లమోలు సుబ్రహ్మణ్యం, ఖగ్గా శ్రీనివాస రావు, పెరుమాళ్ళ సుబ్రమణ్యం, పంచల శివన్నారాయణ, కల్వకొల్లు గోపీ, బేతపూడి మధుబాబు, దుంపల సోములు, నంద్యాల గోపాలకృష్ణ, రెడ్డి వీరరాఘవులు, ఉద్దంటి మురహరి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

ప్రజాసమస్యలపై ఆరు అర్జీలు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం ఆరు అర్జీలు స్వీకరించినట్లు తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ తెలిపారు. కోపల్లె గ్రామంలో విద్యుత్ నియంత్రిణి నుంచి నిప్పురవ్వలు ఇంటిపై ఎగసిపడుతున్నట్లు-1, కొలకలూరు గ్రామంనుంచి అధిక కరెంటు బిల్లులపై-1 సర్వేకు సంబంధించి 4 అర్జీలు కలిపి ఆరుఅర్జీలు స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు. నిర్ణీత కాలవ్యవదిలో సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. కార్యక్రమంలో పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆళ్ళను సత్కరిస్తున్న శ్రీశ్రీ కళా వేదిక

ఆళ్ళకు తెలుగుభాషా సేవా సాహితీ పురస్కారం

ప్రజాశక్తి - తెనాలి

ఏలూరులో రెండు రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ సబంరాల ముగింపులో తెనాలికి చెందిన కవి, రచయిత డాక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావుకు తెలుగుభాషా సేవా సాహితీ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళను సాహితీవేత్తలు, కళాకారులు సోమవారం అభినందించారు.

ప్రజాశక్తి - పొన్నూరు

ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో ప్రతిభ కనబరిచిన పొన్నూరు ప్రాంత కళాకారులకు శ్రీశ్రీ కళావేదిక సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు గ్రామ కవి రచయిత సౌపాటి ప్రభాకం, అభ్యుదయ గీతాలు ఆలపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, ప్రముఖ గేయ రచయిత ప్రజానాట్యమండలి కళాకారుడు పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి సంబంధించిన దేవరకొండ శ్రీనివాస్‌లను సన్మానించారు. కార్యక్రమంలో కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ (సీఈవో శ్రీ శ్రీ కళావేదిక), జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టీ పార్థసారథి జాతీయ అధ్యక్షుడు జి.ఈశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు వీరిని అభినందించారు.

తాగునీరు పుష్కలంగా అందించేందుకు చర్యలు : మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ప్రతిప్రాంతానికి సమగ్రంగా తాగునీటిని అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. సోమవారం నగరంలో అమృత్ 2.0లో భాగంగా సమగ్ర తాగునీటి పథకం అమలుకు రూపొందించిన డిపిఆర్‌పై సలహాలు, సూచనలు కోసం నగరంలోని స్టేక్ హోల్డర్స్, సీనియర్ సిటిజన్స్, ప్రజా ప్రతినిధులతో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు నిర్వహించిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ 2014 నుండి 24/7 తాగునీరు అందిస్తామని జిఎంసి ప్రకటిస్తున్నా ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తుతుందని, రానున్న కాలంలో ప్రతి ప్రాంతానికి నీటిని పుష్కలంగా అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. గోరంట్ల కొండ మీద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనుల పురోగతిపై కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రతివారం పురోగతిపై నివేదిక అడిగారన్నారు. కనుక జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు యుద్ధప్రాతిపదికన గోరంట్ల ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ అమృత్ 2.0ని రానున్న 30 ఏళ్ల వరకు ప్రజలకు తాగునీటి అవసరాలను అంచనా వేసి అమృత్, యుఐడిఎఫ్ నిధుల ద్వారా షుమారు రూ.540 కోట్ల అంచనాలతో డిపిఆర్ రూపొందించామన్నారు. పనులను 2 ఏళ్ల కాల పరిమితితో పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని, ఈప్రాజెక్టులు పూర్తయితే నగర ప్రజలకు తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తే అవకాశం ఉండదన్నారు. డిపిఆర్ పై ప్రజా ప్రతినిధులు, స్టేక్ హోల్డర్స్, సీనియర్ సిటిజన్లు అందించే సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. తొలుత సిఆర్డీఏ మాజీ సిఈ ఆంజనేయులు పిపిటి ద్వారా డిపిఆర్‌ని వివరించారు. అనంతరం కార్పొరేటర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపారు.సమావేశంలో ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్ షేక్.సజీలా, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ డి.శ్రీనివాస్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, రేట్ పెయర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత జమ్మూ కాశ్మీర్ సరిహద్దులో యల్.ఓ.సి (లైన్ ఆఫ్ కంట్రోల్) వద్ద పాకిస్తాన్ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పోలీసు కార్యాలయంలో వినతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కు బాధితులు భారీగా తరలివచ్చారు. ఫిర్యాదులను పోలీసు ఉన్నతాధికారులు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారంకు తగు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ నేతృత్వంలో పలువురి నుంచి వినతులు స్వీకరించారు. మహిళలు, వద్ధుల ఫిర్యాదుల పట్ల దష్టి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలన్నారు.

నా బాబుని నాకు ఇప్పించండి : తల్లి సంధ్యారాణి

తనకు పుట్టిన ఆరేళ్ల బిడ్డను తన తల్లి పెంచుతానని తీసుకుని తిరిగి ఇవ్వడం లేదని నల్లపాడు ప్రాంతానికి చెందిన సంధ్యారాణి ఫిర్యాదు చేశారు. బాబును ఇవ్వాలంటే రూ.2 లక్షలు అడుగుతుందన్నారు. రెండవ కాన్పు సమయంలో మా అమ్మ లక్ష్మీ దగ్గర నా మొదటి బాబుని ఉంచానని నా బాబు ఆధార్ కార్డ్‌లో ఉన్న ఇంటి పేర్ల ను మారుస్తున్నారని తెలిపారు. అప్పటి నుండి నా బాబుని నాకు ఇవ్వకుండా బెదిరిస్తుందని పోలీసులు నాబిడ్డను నాకు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోండి

పాత కక్షలను దష్టిలో పెట్టుకొని తన మరిది కనపర్తి సాంబశివరావు తన అనుచరులతో మద్యం సేవించి వచ్చి తన భర్తను,కొడుకును కొట్టారని,చంపేస్తామని భయపెడుతున్నారని చర్యలు తీసుకోవాలని తారకరామా నగర్ కు చెందిన బి. వెంకాయమ్మ ఫిర్యాదు చేశారు.

సొమ్ములు ఇవ్వడం లేదు తనను నమ్మించి కానూరు శశిధర్ వడ్డీకి ఏడు లక్షలు తీసుకుని ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని,తనకు న్యాయం చేయాలని స్వర్ణభారతి నగర్ కు చెందిన సయ్యద్ నాగూర్ బి ఫిర్యాదు చేశారు.

4 వేల సంక్షేమ వసతి గృహాలకు సన్నబియ్యం

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

కొల్లిపర పిజిఆర్ఎస్‌లో 200 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపరలో అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. నెల రోజుల లోపు గంజాయిని అరికడతామని, రాష్ట్ర వ్యాపితంగా 4వేల సంక్షేమ వసతి గృహాలకు సన్నబియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. సోమవారం కొల్లిపర మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ్ పాల్గొన్నారు. ప్రజల నుండి 200 ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ , నూతన రైస్ కార్డుల కొరకు దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో అందాయన్నారు. అర్జీలు స్వీకరించిన అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమంలో అందిన ప్రతి సమస్యను వారం రోజుల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి నెల 9 వేల 600 మందికి రూ.40 కోట్లు ఎన్ టీ ఆర్ పెన్షన్ క్రింద అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే క్రొత్తగా ఒక కోటి 46 లక్షల మందికి రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. అర్హత కలిగిన వారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొల్లిపర మండలంలో రైతులకు సంబంధించి డొంక రోడ్లు అభివృద్ధి కోసం రూ.10 కోట్లు కేటాయించారన్నారు. రైతులకు మంచి జరగాలనే ఉద్దేశ్యంతో మొట్ట మొదటగా కొల్లిపర మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో రూ. 12వేల కోట్ల నగదును జమ చేసినట్లు చెప్పారు. దావులూరు అడ్డరోడ్డు నుంచి కొల్లిపర వరకు రోడ్డును విస్తరణ చేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయటానికి ఇప్పటికే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు అక్రమణకు గురైతే పంచాయతీరాజ్ శాఖ చర్యలు తీసుకుంటుందని, పారిశుధ్యం విషయంలో ప్రతి గ్రామంలో ప్రజలు భాగస్వాములవ్వాలన్నారు. గ్రామాల్లో చోరీలు అరికట్టడానికి పోలీసు శాఖ ద్వారా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల, డివిజన్ , జిల్లా స్థాయిలతో పిజిఆర్ఎస్ ఏర్పాటు చేస్తున్నామని, అత్యంత ప్రాధాన్యతతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ్ మాట్లాడుతూ ఎక్కువగా మ్యూటేషన్ , రీ సర్వే , రెవెన్యూ అంశాలకు సంబంధించిన అందిన అర్జీలను వారం రోజుల్లో పరిష్కరించే విధంగా పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపిఒ నాగసాయి కుమార్, డిఇఒ సివి రేణుక, జిల్లా ఎఒ ఎస్ వెంకటేశ్వర్లు, ఎడి ఉషారాణి, తెనాలి డిఎస్‌పి జనార్ధనరావు, కొల్లిపర సర్పంచ్ పిల్లి రాదిక తహశీల్దార్ సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

18న మెగా వైద్యశిబిరం

కొల్లిపర మండలం కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను మంత్రి నాదెండ్ల సోమవారం సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలుపై సిబ్బందితో పాటు పేషంట్లను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందించాలనిఓ.పీ సంఖ్య మరింత పెరగాలన్నారు. రక్త నిల్వల కేంద్రంలో రక్తము నిల్వ లేకుంటే ఉపయోగం ఏమిటి అని వైద్యులపై మండిపడ్డారు. ఈ నెల 18 న మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనికి అవసరమైతే తెనాలి జి జి.హెచ్ ఆసుపత్రుల నుండి వైద్యులని పిలిపించు కోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మెడికల్ క్యాంపు విజయవంతం కావాలని ఆదేశించారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 54 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యల పరిష్కారానికి సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు అర్జీలు స్వీకరించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో 17 అర్జీలు, అనంతరం ప్రజల నుండి నేరుగా 37 అర్జీలు స్వీకరించారు. ఆయా అర్జీల పరిష్కారానికి సంబంధిత విభాగాధిపతులకు అందచేసి, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సిటీప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమతం, ఎంహెచ్‌ఓ డాక్టర్ రవిబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, బయాలజిస్ట్ రామారావు, మేనేజర్ బాలాజీ బాష, విభాగాల సూపరింటెండెంట్లు, ఎస్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ కమిషనర్లు

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 199 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, ఆర్‌డిఒ కే.శ్రీనివాసరావు, జెడ్పీ సిఇఒ జ్యోతిబసు ప్రజల నుండి 199 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు అధికారులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని గడువులోపు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన పిటీషన్లు గుణాత్మకంగా , సహేతుకంగా ఉందా, లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డియంహెచ్‌ఒ డాక్టర్ శ్రావణబాబు, సిపిఒ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు, బిల్లుల బకాయిలు చెల్లించాలి : సిఐటియు

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ ఐదు నెలల వేతనాలు, బిల్లుల బకాయిలు విడుదల చేయాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సిఐటియు) నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. 2024 డిసెంబర్ నుండి బకాయిలు ఉండటం వల్ల పెట్టుబడి పెట్టే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇస్కాన్ వంటి సంస్థలు నిర్వహించే మండలాల్లో కేంద్రం నుండి వచ్చే రూ.1000లు కూడా ఇవ్వట్లేదన్నారు. జావ తయారీకి గ్యాస్ ఇవ్వాలని, మెనూలు చేసిన మార్పులకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. నెలల తరబడి బిల్లులు, వేతనాలు పెండింగ్ పెడితే వంట ఎలా చేయాలని ప్రశ్నించారు. గత డిసెంబర్‌లో మెనూ ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించినా ఇంత వరకూ అమలు చేయలేదన్నారు. పైగా వారానికి మూడ్రోజులు ఎగ్‌ఫ్రై చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, లేకపోతే వెళ్లిపోండని బెదిరిస్తున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఆయా ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, ఆర్.రమణమ్మ, ఎం.మార్తమ్మ, కె.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా సిమెంట్ రోడ్డు..

తాడికొండలోని పాతసినిమాహాల్ ఎదురుగా ఉన్న పంచాయతీ రోడ్డులో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని గ్రామానికి చెందిన కనగాల పూర్ణచంద్రరావు, కనగాల స్రవంతి అర్జీ అందచేశారు. సైడ్ డ్రైన్లకు స్థలం లేకుండా రోడ్డు నిర్మించారన్నారు. కాల్వల్లో సిల్ట్ తీయటానికి కూడా అవకాశం లేదన్నారు. పంచాయతీ సెక్రెటరీకి విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. కావున సమస్య పరిష్కరించాలని కోరారు.

వికలాంగ పింఛను పెంచాలని అర్జీ

దుగ్గిరాల మండలం, చిలువూరుకు చెందిన కట్టా రాకేష్‌కు రూ.15వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అతని తల్లిదండ్రులు కట్టా సుజాత, రాము అర్జీ అందచేశారు. తమ కుమారుడు పుట్టుకతోనే వికలాంగుడని, పూర్తిగా మంచానికే పరిమితం అయ్యాడని, అతన్ని చూసుకోవటానికి ఒకరు తోడుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రూ.6వేలు పెన్సన్ వస్తుందని, పూర్తిగా కదలలేని పరిస్థితిలో ఉన్నందున రూ.15వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.